




పతివాడ
మార్కండేయులు

ఘాట్ల్లాంటి ఎత్తుపల్లాల్లోంచి తన బరువైన కాయాన్ని మెల్లిగా యీడ్చుకుంటూ అరగంటాలస్యంగా వాల్టేరు - రాయపూరు పాసింజరు రాయఘడ చేరుకుంది. ట్రైను దిగి, ప్లాట్‌ఫాం దాటి బయటికొచ్చేడు చిట్టిబాబు. తను రాయఘడ వెళ్ళటం అదే మొదటి సారి. జెకెపూరు పేపరుమిల్లు స్కూల్లో పనిచేస్తున్న తన మిత్రుడు

రాజును కలుసుకునేందుకు వచ్చేడు. ఊళ్లో వున్నది ఒకే ఒక సిటీ బస్సు. అదిగూడా అరగంటాలస్యంగా స్టేషను ఆవరణలో ప్రవేశించింది. రాజును చిట్టిబాబు కలుసుకునేటప్పటికి సుమారు ఒంటి గంట దాటింది.

చిట్టిబాబును చూడగానే మొదట రాజు ఆశ్చర్యపోయాడు. అంతలో తేరుకుని, పొడిదగ్గుతో పాటు చిన్న చిరునవ్వు నవ్వేడు. తర్వాత చేయికలిపేడు

ఇంతలో మేం వున్న టీచరు రూమును దాటుకుంటూ పోతున్న ప్యూన్‌ని పిలిచి, కాఫీ తెమ్మని డబ్బులిచ్చేడు. గదినీ, గది గోడల్నీ, మీద తిరిగే ఫంకానీ పరిశీలిస్తున్నాడు చిట్టిబాబు. గదిలోపలి వాతావరణం చాలా అందంగా ప్రశాంతంగా వుంది.గది కిటికీల్లోంచి ఫాక్టరీ క్వార్టర్సు కనిపిస్తున్నాయి. దరిద్రపు ఛాయలు ఆ ప్రక్క ఎక్కడా తొంగి చూడట్లేదు. కనుచూపు మేరలో అటువేపంతా అందంగా, ఆహ్లాదంగా వుంది!

క్వార్టర్సు ముందు రకరకాల రంగులు గల అందమైన పూతోటలున్నాయి. కాని ఎక్కణ్ణుంచో చెప్పలేని దుర్వాసన నొస్తోంది. కోళ్ళను తినితిని తెగబలిసి కొన్నాళ్ళకు పాపం పండి జబ్బుతో చచ్చిన నక్కలోంచొచ్చే చచ్చే కుళ్ళు వాసన

రెండు మూడు కుశల ప్రశ్నలయ్యేక యిద్దరి మధ్యా కాలం ఊపిరాడక స్తంభించి పోయింది. ఫంకా తిరుగుడు తప్ప గదిలో వేరే శబ్దం లేదు.

కానీ ప్రక్క గదుల్లోంచి పిల్లల అరుపులు.

మాస్టర్ల బెత్తం చప్పుళ్ళు.

ఇంతలో కాఫీ లొచ్చేయి!

"ఏంవిట్రా ఆ కుళ్ళు వాసన?" కాఫీ తాగుతూ యిద్దరి మధ్యా పేరుకున్న నిశ్శబ్దాన్ని చీల్చేడు చిట్టిబాబు.

"ఫాక్టరీ విడిచిపెట్టే కుళ్ళు నీళ్ళు! అది యీ ప్రక్కనే కాలువలోంచి పారుతోంది."

"అదెందులో కలుస్తుంది?"


"ఏట్లో."

"ఏంవిటీ, ఏట్లోనా!" గుండె ఆగిపోయినంతగా అదిరిపోయి ఆశ్చర్యపోయేడు.

"అవును. ఏట్లోనే!"

"మరి క్రింద వూళ్ళలో ఏటి నీళ్ళపై ఆధారపడి బ్రతికేవాళ్ళ సంగతి "


"ఏవిటా! ఈ నీటినే నమ్ముకున్న జనం అరవై ఏళ్ళకూ బ్రతకటానికి బదులు ముప్పయ్యో పడిలోనే చావాలి. ఏట్లోనే స్నానం చేసేవాళ్ళు దురదల్ని తగిలించుకుని. వాటిని గోక్కొని, పుళ్లను పెంచుకుని వికృతంగా మారి—మాడి పోవాలి! ఏటి నీళ్ళనే కాలవల్లోకి తీసుకుని




పంటలు పండించే పేద రైతు తమ్ముళ్లు పంటలకోసం నిరాశలోపడి నలిగిపోవాలి.'

రాజు చెప్పిన మాటలు విన్న చిట్టిబాబు కళ్లెదుట భయంకరమైన దృశ్యాలు వెలసిపోయిన రంగుల చిత్రాల్లా కనుపించ సాగాయి. "ఒరే చిట్టిబాబూ, ప్రస్తావనొచ్చింది గాబట్టి చెబుతున్నాను విను. ఇరవై నాలుగేళ్ళ స్వాతంత్ర్యం తర్వాత గూడా దేశం ఏమీ మార్లేదని మానాన్న యిప్పటికీ చెబుతుంటారు. ఇప్పటికంటె బ్రిటిషు ప్రభుత్వంలోని జీవితమే ఎంతో హాయిగా వుండేదిట! అవున్నా నిజమే! స్వాతంత్ర్యం వచ్చేక మన దేశం ఏమాత్రం ఎదిగింది? ఎవరు పెరిగేరు? కాకపోతే దేశంలోఎన్నో ఫాక్టరీలు, బాంకులు యింకా పెరుగుతునే వున్నాయి. అయితే యివేమైనా సామాన్య ప్రజను వుద్ధరించేయా? లక్షాధికార్లు కోటీశ్వరులయ్యేరు. కోటీశ్వర్లు కోట్లకు పడగలెత్తేరు. ముప్ఫై ఎకరాల భూమి గల

వాడు మూడు వందల ఎకరాలకు అధిపత య్యేడు. అంతేరా. టా టా, బిర్లా వంటి పెద్ద బాబాలే బాగుపడ్డారు గాని, నువ్వూ, నేనూ బాగుపడ్డామా? అలా న్యాయంగా బాగు పడ్డావాణ్ని ఒకణ్ణి చూపించు డబ్బూ సుఖమూ, మర్యాదా, మన్ననా, సలాంలూ కార్లూ. ఏర్ కండిషండు గదులూ అన్నీ ఆ పెదబాబులకే' మనం మాత్రం ఎప్పటికీ యిలా మరుగుజ్జులుగానే వుండి పోవాలి. అది ఒకటో రకం రూలు' ఎదిగేవాడే ఎదగాలి. మనం సగటు మనుషులం.సగటు కింకా దిగువే మన బతుకులు "అంటూ ఆవేశంగా రాజు గొంతు లోంచొచ్చే మాటలు, గుండె లోతుల్లోంచి చాలా బరువుగా వచ్చేయన్న సంగతి చిట్టిబాబు గ్రహించలేక పోలేదు.



చివర్లో రాజు గొంతు బొంగురుపోయి నట్టు అనిపించింది కళ్ళల్లో నీళ్ళు నాగరి కతకు భయపడి, లోపల్లోపలే యింకి పోయేయి! చిట్టిబాబుకి తెల్సురాజు పరిస్థితి ఏమిటో? జబ్బులో మంచానికి కరచుకు పోయిన తల్లి దండ్రులు పెళ్లి కి ఎదిగి పోయిన యిద్దరు చెల్లెల్లు, వాళ్ళ తర్వాత ఏడవ తరగతి చదివే మరో చెల్లెలు, అందరికీ ఆఖరున ఆశగా ఒక తమ్ముడు, ఇదీ అతని కుటుంబం! ఇంతటి కుటుం బానికీ యజమాని రాజు వాళ్ళందరి అవస రాలకూ ఆధారం అతని జీతం అదీ నూట యాభై రూపాయలు మాత్రమే!

రాజు ముఖంలోకి సూటిగా చూశేడు చిట్టిబాబు. జేగురు రంగు పూసుకున్నట్టు ముఖం కాస్త ఎర్రబడింది. వెంటనే కిటికీ వేపు ముఖం తిప్పుకున్నాడు.


కిటికీకి అవతల పదిగజాల దూరంలో గులాబి మొక్క సూర్యునివేపు సూటిగా చూస్తోంది. మొక్కన రెండేపూలు కొత్త పెళ్ళికూతురిలా అందంగా సింగారించుకుని నించున్నాయి. రెక్కలన్నీ విచ్చుకుని, ఎర్రని రంగుతో నిగనిగ మెరుస్తు పెద్దంటి ఆడబడుచుల్లా గర్వంగా

ఎప్పుడో మొక్క నుంచి జారిపోయి, మట్టిలో పడి, మళ్ళీమొక్క ఎక్కగల చేవ లేక వడలిపోయి, వికృ తంగా మారి, దీనంగా మొక్క నున్న పూలవేపు చూస్తున్నాయి. ఏడెనిమిది గులాబీలు క్రింద.

"ఛీ' అలా చూడకండి మావేపు. ఎందుకలా చూస్తారు. ఏమిటా అరుపులు? అది మీ భార్య, మీవి నేల బతుకులు. ఇప్పటికి మా జీవితంలో ఏడుపనేది లేదు. మమ్మల్నిలా ఆనందంగా వుండనీయండి!' అన్నట్టు ముఖం పెట్టి గర్వంగా, అతిశ యంగా మొక్కనున్న పూలు,-క్రింద పడి పోయిన పూలవేపు చూస్తున్నాయి.

కాని అంతకన్న అతిశయంగా తమని సమీపిస్తున్న—అరగజం దూరంలోవున్న పెనుగాలి సంగతి వాటికేం తెలుసు?

ఇంతలో క్లాసుకు టైమయి రాజు




లేచేడు. ఏంతోచక చిట్టిబాబు స్కూలు వెనుక వేపు బయలుదేరేడు.

అక్కడ, ఆ ప్రక్కనుంచే మురికినీటి కాలువ పారుతోంది నాలుగయిదు అడుగుల లోతుగల కాలువది కాలువనిండా నీరు పారుతోంది. ఓ పెద్ద రాక్షసి మనుష్యుల్ని తిని తిని, అరుగక కక్కేసుకున్నప్పుడు కారే చొంగలికంపు కొడుతుంది ఆ నీరు! రెండు మూడు దగ్గర్ల కాలువ దాటేందుకు సుమారు ఆరడుగుల పొడవుగల కర్రలున్నాయి. అలాంటి దగ్గర కాలువ కిరుప్రక్కలా కర్రను కలిపి ఎత్తుగా నురగ పేరుకుంది. అది, భూమికి పుట్టిన పుండు కార్చేరసిలా, చిన్నపిల్లలు చూడగానే జడుసుకునేటట్టుగా చూడ్డానికి చాలా అసహ్యంగా కనిపిస్తోంది. కాలువలో అంతవరకూ చప్పుడు చేసుకుంటూ వస్తున్న నీరు-ఎప్పటికీ దొరకని బ్లాక్ మార్కెట్టు వస్తుపనిలా, జేబులో తేలులా చాపకింద చల్లగా పారేస్తున్న నీరులా ఎలక్కోసం దొంగనడకలు నడుస్తున్న పిల్లిలా నురగక్రిందనుంచి సాగిపోతుంది.

అక్కడికి మరికొద్ది దూరంలో ఓ పెద్ద టాంకు వుంది. ఆ టాంకు తాలూక యింజను గదిలో వర్కరువద్దకు వెళ్ళి.

"ఈ టాంకు ఏవిటండీ?" అనడిగేడు చిట్టిబాబు.

"వాటరు టాంకు!"

"దీంట్లోకి నీరెక్కణ్నుంచి వస్తోంది?"

"ఏట్లోంచి."

"దేనికుపయోగిస్తారీ నీళ్ళు?"

"ఇక్కడ నీళ్ళను క్లీన్‌చేసి కంపెనీ పనికి వినియోగిస్తారు. అదిగో అటువేపు గొట్టాలున్నాయి. ఏటిగుండా ఆ గొట్టాల ద్వారా నీళ్ళు యిక్కడికొస్తాయి" అన్నాడతను.

"మరా కాలువగుండా పోతున్న మురికి నీరు?" రాజు చెప్పిన మాటలే మళ్ళా ఇతని నోటిగుండా వినాలనిపించి అడిగేడు చిట్టిబాబు. ఎందుకంటే రాజు బీదల పక్షం వాడు. ఈ వర్కరు మాత్రం చాలామంది వర్కర్లలా గబ్బిలాయి కావచ్చు గదా? ఏ పక్షానికీ చెందనివాళ్ళ జడ్జిమెంటు ఒక్కోమాటు కరెక్టుగా వుంటుంది.

"ఈ టాంకులోకి నీరు తెస్తున్న గొట్టాలకు క్రింది భాగాన్న, ఆ కాలువ నీరు అదే ఏట్లో కలుస్తోంది." ఆ నీరు అలా కలవటంలో తనకేమీ సంబంధం లేదన్నట్టు సంశయం తీర్చేశాడు.

లక్ష తొంభై ప్రశ్నల నాట్యం, కోటి గొంతుల అరుపులు చిట్టిబాబు మెదడులో నిలచిపోయేయి!

మరింక ఆ వూళ్లో అట్టేసేపు వుంటానికి యిష్టంలేక రాజుకి చెప్పేసి, ఆ సాయంత్రమే తన మేనమావ యింటికి గుమడ వెళ్ళిపోయేడు.

* * *

గుమడ చాలా చిన్నవూరు. రాయఘడ పేపరు మిల్లు వదిలేస్తున్న కుళ్లు నీళ్ళ ప్రవాహాని కానుకుని వున్న ఆ పల్లెలో మూడువందల యిళ్ళకంటె ఎక్కువగా వుండవు. అరకు లోయల్లోని రోడ్లలా చదుననేది మచ్చుకైనా లేకుండా గోతులు గోతుల్తో, చెత్తా చెదారంతో నిండి వుంటుంది రోడ్డు. వర్షంపడితే యిహ రోడ్డుమీద నడవటానికి ఏమాత్రమూ వీలుపడదు. కాలు పెట్టేసరికే జారే ప్రమాదంగల బురదమట్టి రోడ్డు అది. పదిసంవత్సరాల క్రితమే ఆ వూరికి ఆరుమైళ్ళ దూరంవరకూ వచ్చి ఆగిపోయింది. ఎలక్ట్రిసిటీ! పది సంవత్సరాల క్రితమే వూరికి మైలు దూరం వరకూ వచ్చి ఆగిపోయాయి కుళాయిలు! సరే ప్రగతిమాట పందొమ్మిది వందల నలభయ్యేడుకు పూర్వమే ఆగిపోయింది, ఆ వూరున్న దేశానికవతల!

ఆ వూరికి నాయుడు వున్నాడు.

ప్రెసిడెంటూ వున్నాడు.

కనుకనే ఆ వూరకి కళాకాంతులు లేకుండా ఐపోయింది.

ఊరికి సుమారు ఫర్లాంగుదూరంలో తారురోడ్డు వుంది. రోడ్డు కిరుప్రక్కలా నాలుగు కాఫీ దుకాణాలున్నాయి. వాట్లో గంగరాజు కాఫీదుకాణం కాస్త ప్రసిద్ధి మట్టిగోడలకు రెండు వేపులా బల్లలు పాతించేడు. అక్కడ కూర్చొనేందుకు సుఖంగా వుంటుందని, రోడ్డుకి ఎవ

రొచ్చినా ఆ దుకాణంలోకే వెళ్తారు. వెళ్ళి తమ రాజకీయ పరిజ్ఞానాన్ని, వూళ్లోవున్న రెండు పార్టీల తగవుల్ని, వూళ్లో ఎవరి మీదో వాలే అమ్మవారిగూర్చి, ఆవారంలో జరగబోయే కోళ్ళపందాల గూర్చి ౖక రకాలుగా చర్చలు జరుపుకుంటారు. అక్కడ చెప్పుకోతగ్గ బేరాలుండవు గాని, వచ్చేపోయే జనసంచారం అధికంగా వుంటుంది. వూళ్లో పేకదాసులు గూడా అక్కడికే చేరి పేక ఆడుకుంటారు. అంచేత దాన్ని "కాపీ ఒటేలు" అనటం కంటే "కంపీ ఒటేలు" అనటం సబవుగా వుంటుందని చాలామంది అభిప్రాయం. అందరూ అలాగే పిలుస్తారు కూడా।

ఆ హోటల్లో కూర్చొని కాఫీ తాగు తుండగా, "ఎవులింటికి బావ్ సుట్టరికం?" అన్న ఓ గొంతు వినిపించింది చిట్టిబాబుకి.

తలెత్తి ఎదుటవేపుగా వున్న వ్యక్తిని చూశాడు. నాలుగయిదు దపాలు అతను ఆ వూరు వెళ్ళినప్పటికీ, ఆ వ్యక్తినెప్పుడూ చూడ్డం తటస్థించలేదు

మాసిన గెడ్డం, నెరిపటానికి సిద్ధంగా వున్న జుత్తు, చినుగుల బనీను, దానిక్రింద మునుకులమీదకుకట్టే పంచెకట్టు, లోతుకు పోయిన కళ్ళతో సూటిగా చిట్టిబాబు కళ్ళ ల్లోకే చూస్తున్నాడు అతను

"నారాయణస్వామిగారింటికి।"

---

✻ కాన్పుల ఆస్పత్రిలో నర్సు బయటకొచ్చి ఒకాయన్ను "చూచి అయ్యా మీకు మగపిల్లాడు" అని చెప్పింది.

ఇంతలో చాలాసేపటినుంచి కాచుకు కూర్చున్న పెద్ద మనిషి లేచి సిగరెట్ నేలకేసి కొట్టి పెద్దగా "నా కన్నా వెనక ఇప్పుడే వచ్చాడాయన, నేనేమో ప్రొద్దున్నే వచ్చాను—ఆయనతో చెప్పడంలో నీ వుద్దేశం ఏమిటి?" అన్నాడు.

—బాచన్.

"తమరిదేవూరు?"

"విశాఖపట్నం"

"ఏటి, నారాయణస్వామిగోరి అప్పకొడుకువేటండీ?" అడిగేడు అతను.

అవునన్నట్టు తలూపేడు చిట్టిబాబు. విశాఖపట్నంలో జీవనం గూర్చి, విమానాల గూర్చి, అక్కడున్న ఆసుపత్రి గొప్పతనం గూర్చి రెండు మూడు ప్రశ్నలు వేసి అంతటితో ఆగిపోయేడు. చిట్టిబాబు కెందుకో అతన్తో ఇంకా మాటాడాలనిపించింది వెంటనే,

"మీదీవూరేనా?" అనడిగేడు.

అతను తలూపేడు.

"మీ పేరు?"

"బద్రయ్య."

మూర్తీభవించిన... 



"పనేంవిటి, వ్యవసాయంవేనా?"


"కాదండీ, కుమ్మరిపని మేం కుమ్మర్లం. కుండలు చేత్తామండి మట్టితోటి. అసలు తమరు చూసే వుండరు."

"అందరూ మీ దగ్గరేనా వాడిక?"

"మంచోడివే బాబూ! మట్టికుండలు ఎవడోడుతాడండె?"

"అంటే?"

"అంటేటని నువ్వడిగితే, ఏటి సెప్మంటారు బావ్? గవార్నమెంటోడికి మానాటోలం కనబడమండె దేశంలో నన్నికులాలోలికిన్లు యిత్తన్నారుగాని బావో మా కుమ్మర్లందు పిసరంత కనికరం సూపరండే! పోనింతా సేసూరుకున్నారా అంటే అదీ నేదు. కంపెనీలు-గింపినీలు పెట్టి, మా తలలు కడిగించి, మామన్ను మా నోట్లోనే కుక్కి కడుపున బుగ్గోసినారు. ఏటి సెప్మంటావు బావ్? గిన్నెలు, గలాసలు, కండ్లు, తెడ్లు, తసలాలు అంటినీ కంపినీవోలే తవార్జేసి బజార్న బడేత్తున్నారు. ఉన్నోడు - లేనోడు, కోలోడు-నాలోడు అంతా అయే వోడుతున్నారు. ఇక మాంవు మట్టితో తవార్జేసిన వెవలు కొంటారండే? మట్టి బతుకులు బావ్ మావి, మట్టి బతుకులాని! ఒక్కో రోజు తాగడానికి గంజినీల్లకు దిక్కునేక డొక్కలు కాల్లెట్టుకుని కల్లు మూసుకుని కునికిపోతాం. అడుక్కోనేం! మర్యాదకోసం కాదు బావ్, "దుక్కనాగున్నావు. నీకేటిపోయీ కాలం వొచ్చింది నంజాకొడుకా ఎల్లెల్లు!" అంటారు. అద్దదిగో బావూ, పక్కూరి నాయుడు బావుకి రెండొందలెకరాల పలబూంవి వుంది. ఆ బావు బామ్మరిదికి మూడొందల ముప్పయి మాగానుంది. పుడుతూనే యీ అందరూ పట్టాలొట్టుకుని పుట్నారేటండీ? బంజరు బూంవులు కరువొచ్చినన్ని వున్నాయి గాని అవి మా వరకు రావు. ఏ దరమాతుడైనా మాకు




పట్టాలియ్యిటానికి నలబడ్నా, ఎవరోమరాక పెదబాబు మద్దెన పితలాటకం నాటి తిరకా పెడతాడు. అందుకే ఏటి సెయ్యిటానికి అవుకోసం నేక, కరవడికి తల్లి బూదేవినే నమ్ముకున్నాం. ఏదో ఆ అమ్మదయ వొల్ల ఒక పూటకు నేకపోయినా, మారు పూటకైనా యింత కలో, అంబలో దొరుకు తుంది. మరి మాకు ఏపిక నేదండి. మా తోటే ఈ దరిద్రం పోదండి మా పిల్లలు, ఆలపిల్లలు యిలాగ ఆలంవరికీ ఎంటాడు తుంది ఇంతే బాప్. మా బతుకు లిలా తెల్లారాల్సిందే' దేవుడు మాకింతే రాసి పెట్టినాడు మా కర్మానికి మేం కాలి పోవల్సిందే ”

చిట్టిబాబుతో పాటు మరో నాలుగైదు గురు దుకాణంలో కూర్చుని విన్నారు.

“నిజ(మే, దేవుడు మనకంతే రాసి నాడు. మన(మేటి సేయిగలం?” ఇది మన తప్పు కాదు అన్నట్టు మాటాడేడు ఒకడు.

“పోయేస్! ఆడన్నట్టు ఏటి పెద్దోల్లంతా బూ(ముల పట్టాలొట్టుకునేబూమ్మీద కొచ్చినారేటి? బతుకులోని కిటుకు లెరిగి ఆల్లు పెమోజకులయ్యేరు. పా(పవని బెంగెట్టుకుని మన(మే(మీ సెయ్యినేక పోనాం. అదిగో అక్కడే వుంది మననీరస తన(వూ, సేతకాని తన(మూను.” ఎదిరించేడు యింకోహడు.

“ఒల్లొల్ల కామేస, ' తాడూ-బొ(గరం వేసి మాటాడు తాడీడు ఈ జనమ్ములో మనం సేసుకున్న క ర్మ మన్నెంటాడు తుంటే, మద్దె ఎద్దోడి మీద నీ కెందు కింత కసి ' ఆదారి గొంతును మ్మ

కొ_స్త పూరించి గట్టిగా అన్నాడు మరో హాడు.

దేవుడి రాతనీ, పూర్వజన్మ కర్మనీ. నిజం గ్రహించలేక, నమ్మకాల మధ్య నలిగిపోతు కర్మసిద్ధాంతాలు వల్లెవేసే వారి మాటలు, ఒకడు లేచినా, 'తప్పు-తప్పు'ని రెండోవాడి దబాయింపు చిట్టిబాబుకి చికా కనిపించింది.

ఇక అట్టేసేపు అక్కడ కూచోలేక ఏటి వేపునడిచేడు. నీ లాటి రేవు వేపుగల సుమారు యిరవయ్యడుగుల ఎత్తు గల గట్టు దిగుతున్న చిట్టిబాబు మనసులో యింకా భద్రయ్య రూపం, అతని మాటలు మెదులుతునే వున్నాయి.

అంతలో ఒక అవ్వ గడగడ వణుకుతూ, వూగుతూ, ఒక చేత్తో ఖాళీకుండ వేల్లాడేసుకుంటూ, రెండో చేత్తో కర్ర సహాయంతో ముందుకు నడుస్తూ ఎవర్నో తిట్టుకుంటూ చిట్టిబాబుకి ఎదరవుతూంది.

ఆమె శరీరం ముడతల్తో ముడుచుకుపోయింది. వదలిపోయిన గోంగూర కాడల్లా ఆమె చేతులు గుంతలుపడ్డ కళ్లు....బలం లేని కాళ్ళ మీద సోలిపోయిన నడుం....ఆ అవ్వకంటె ఒక శవం నయం!

అవ్వ తిట్టులు రాన్రాను ఎక్కువయ్యేయి.

నెత్తి మీద కుండెత్తి ఎదురుగుండా వస్తూన్న ఓ నడివయసుకా..., "ఏమె ముసలమ్మా, ఏంటయిందే?" అంది తిట్టుకుంటూ పోతున్న అవ్వనాపి.

ఏం జరిగిందో వినాలనే కోరిక చిట్టిబాబుతో ఉబలాట పడింది. అతని కాళ్ళు ఆగిపోయేయి.

"ఏవ్చేద్దు ఎల్లెలు!" అంది విసుక్కుంటూ.

"వూస్ సెప్పే ఏటయ్యిందో?" అడిగింది ఆవిడ.

"ఏటంటావా? కొంపనింత దిక్కులేక, గంజి కాసుకోటానికి యిన్నీల్లు పట్టుకెల్దా మనొచ్చినాను. దొంగబోసిడీకి మిల్లోలు కుల్లునీల్లు ఇప్పుడొగ్గేసినారు. కంపు అంతా ఏట్లోబడి కొట్టుకొత్తన్నాది. నా నేటి సెయ్యను దేఁవుడో యిప్పుడు? మూలు గుల్లో సత్తువారిపోనాది. నానుమట్టు గుండి పోన్ను అందర్నీ అతగాడ చేసుకుని, నాకీ పడివాట్లు యిదేసినాడు. నన్నిడీసినాడీ బూమ్మీద...." అంటూ సొనుక్కుంటూ ముసలమ్మ ముందుకు కదిలింది.

అంతవరకూ అక్కడే వుండి, అదంతా విన్న చిట్టిబాబుకి కొంత అర్ధం అయీ, కొంత అర్ధంగాకపోయేసరికి-ముసలమ్మను దాటుకుంటూ నీటివేపు పోతున్న ఆమెనాపి—

"ఏఁవిటమ్మా, ఎందుకా ముసలమ్మ ఏడ్చుకుంటూ వెళ్ళిపోతుంది?" అనడిగేడు.

"రాయిగడ పేపరు మిల్లోలు కంపు నీరొగ్గేసినారట! ఈ ఏట్లోనే అది కలు

స్తాది కదా? ఆ బాబులు రాత్తుల్లె సామానంగా నీల్లొగ్గుతారు. ఒక్కోదవాల కాలువొల సాడయితే నీల్లాగిపోతాయి. సూసి దార్లు సరిగ్గాజేసి యిడుత్తారు. కాకపోయినా, యీనీల్లెప్పుడూ ఆలాగ్గ కంపుగానే వుంటాయి. ఈ నీలు తాగనేంబాబూ, ఎలక సచ్చిన కంపు!" అని చెప్పి ఆమె ముందుకు కదలబోయింది.

"మరి నువ్వెందుకూ, ఆ నీళ్లు తీసుకోటానికెళుతున్నావు?" అడిగేడు అయోమయంగా.

"కొంపన ఎలకలు బడ్డాయని, కొంపనే నిప్పెట్టుకుంటాఁవేటి బాబూ?" అంది ప్రశ్నగా.

"మరి ఆ లవ్వ ఏఁవి వెళిపోతుంది ఖాళీ కుండతో?"

"దానికీ నీలు దాగితే కడుపల తిప్పేసి సోంతులొత్తాయి. అందుకని, అల్లా కనబడతున్నకాడ పొలంలో నుయ్యినుంచి నీల్లెట్టుకొత్తాది."

"ఏం ఊళ్లో నుయ్యిలేదా?"

"ఎందుకునేదు. కాని బాబూ, ఆ నూతిలొకత్తిపడి సచ్చిపోనాది."

చిట్టిబాబు అదిరిపడ్డాడు ఆత్మహత్య.!!

"ఏం, ఎందుకు చనిపోయింది?"

"దాని మొగుడు నచ్చన్నైటోల్లలో తిరుగుతున్నాడని అనుమానంపడి, పోలీసోల్లునిగాయేసినారు. ఆ మద్దెనోరోజు త్రాోడుమీద అవుపడగానే తుపాకితో కాల్చి సంపేసినారు. అది సావామంది సూసినారుగాని, పోలీసోల్లకి ఎదురెల్లగల దమ్ము లెవలకున్నాయి. అల్ల కడ్డినోరునేరు మరి! మరింక దిక్కునేక ఆ ఆడముండ, ముగ్గురు పిల్లల్ని ముసలత్త కప్పజెప్పేసి అది నూతినబడి సచ్చింది. దానత్తే యిందాక వెల్లిపోయిన ముసల్ది!"

అంటూ ఆ ఆడకూతురి ఆత్మహత్యకు కారణం చెప్పి, ముందుకు పోయి, నీటిలో కుండ ముంచుకుని యింటివేపు వెళ్ళిపోయిందా నడివయస్కురాలు.

ఆ ఉదంతం విన్న చిట్టిబాబు చికితుడైపోయేడు. చాలాసేపు అక్కణ్నుంచి కదలలేక పోయేడు. కాళ్లు భూమిలోపలకి దొచ్చుకు పోతున్నట్టు అనిపించింది. అతని మనసు చెదిరిపోయింది. కళ్ళెదుట–పీడితుల, తాడితుల, బాధితుల వందలాది
వేలాది లక్షలాది ప్రజల ఆర్తనాదాలు
దరిద్రపు వాపులు పిల్లల ఆకలి
ఆకలి వాపులు దోపిడీలు దౌర్జ
న్యాలు హత్యలు ఘోరాలు విప్ల
వాలు సైన్యాలు పోలీసులు
కాల్పులు అరుపులు.

